గోవాలో అమెరికా సైనికస్థావరాలు భారతదేశ భద్రతకే ప్రమాదం

[గోవా, డయ్యూ, డామన్‌ల చరిత్ర - 6]

ప్రఖ్యాత సోవియట్ ప్రాచ్య విజ్ఞాన పరిశోధకులు వ్రాసిన "ది లాస్ట్ కాలనీస్ ఇన్ ఏషియా' అన్న పరిశోధక గ్రంథంలో భారతదేశానికి సంబంధించిన పోర్చుగీస్ వలసల చారిత్రక, రాజకీయాది వివరాలను పాఠకులకు వరుసగా అందిస్తున్నాం ఈ వారం చివరి వ్యాసాన్ని ప్రకటిస్తున్నాం [సం]

భారతదేశంలోని పోర్చుగీస్ స్థావరాలలో ప్రధాన వృత్తి వ్యవసాయం అయితే ఈమాత్రం వ్యవసాయోత్పత్తి పోర్చుగీసు స్థావరాలలోని జనాభాకు తగినంత ఆహారపదార్థాలను అందించలేకపోతోంది వీరిక్కావలసిన సరుకులలో గాలభాగం భారతదేశం నుంచే వస్తున్నాయి స్థావరాలలోని పారతంత్రభూములన్నీ పోర్చుగీసు భూస్వాములు, మతాధిపతులక్రింద వున్నాయి వారు నేటికీ మధ్యయుగాలనాటి పద్ధతుల్లోనే భూములను సాగు చేస్తున్నారు అనేక విశాల ప్రాంతాలుపడావులుగా పడివున్నాయి మొత్తం భూమిలో మూడింట ఒక వంతుమాత్రమే సాగులో వుంది

ఈ స్థావరాల్లో పరిశ్రమల అభివృద్ధి కూడా అంతంతే అభివృద్ధి చేయబడ్డ పరిశ్రమలల్లా-గనులు, ఆహార పరిశ్రమలు మాత్రమే 1952లో గోవాలో 252 గనులున్నాయి ముడి ఇనుము ప్రధానంగా సెనిగోన్ జిల్లాలో దొరకుతుంది ఇక్కడి ముడి ఇనుము 50 - 60 శాతాన్ని ఎగుమతి అవుతుందని అంచనా వ్యాపెం, సంగూమ్, బిచోలిమ్ ప్రాంతాల్లో మాంగనీస్ విస్తారంగా లభిస్తుంది ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం ఇనుము, మాంగనీస్ ముడిసరుకుల త్రవ్వం యింకా ఎక్కువైంది 1954 లో ముడి ఇనుము 18 లక్షల 90 వేల 650 టన్నులు, మాంగనీస్ 1 లక్ష 5,919 టన్నులు వుం- వేపల పరిశ్రమ కూడా ఎక్కువే వేపలను, ఉప్పును ఎక్కువగా పొరుగునే వున్న భారత జిల్లాలకు నౌకలపై ఎగుమతి చేస్తుంటారు ముడి ఖనిజ సరుకుల్ని ముఖ్యంగా పశ్చిమ జర్మనీ, జపాన్, అమెరికాలకు ఎగుమతిచేస్తారు. గోవాలోని మాంగనీస్‌ఖనిజాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకునే దేశం అమెరికా గోవా, డయ్యూ, డామన్‌ల సహజసంపద అంతా విదేశీ సుత్తిపెట్టుబడిదార్ల ప్రయోజనాలకే వినియోగింపబడుతోంది ఇనుము, మాంగనీసు ముడి సరుకులు ద్వితీయతంలో అమెరికా-జపాన్ సుత్తిదారుల ప్రయోజనాలకే వినియోగపడుతున్నాయి అమెరికా, జపాన్, పశ్చిమ జర్మనీ సుత్తిదార్లు భారతదేశంలోని పోర్చుగీస్ స్థావరాలను నిరంతరం దోచుకోవడంలో నిమగ్నులై వున్నారు ముడి ఇనుము, మాంగనీస్ ఎగుమతుల పెరగడం ఇందుకు ప్రబల నిదర్శనం

	1948	1949	1950	1951	1952	1953
ముడిఇనుము (టన్నుల్లో)	87,985	49,188	70,984	2,80,610	8,00,000	4,82,000
మాంగనీస్ ఖనిజం (టన్నుల్లో)	4,728	11,197	20,145	49,874	51,000	1,82,00

పోర్చుగీస్ వలసపాలనా, గోవాలోని స్థానిక పెట్టుబడిదారీ వాణిజ్య వర్గాలూ విదేశీ సామ్రాజ్యవాద దోపిడీలో భాగస్వాములుగావుంటున్నారు ఈవిధంగా నేవల్ ఓవర్‌సీస్ బ్యాంకు అనే సుత్తిసంస్థ 1954లో పోర్చుగీస్ స్థావరాలనుండి 16కోట్ల రూపాయల పైచిలుకు లాభాలు సంపాదించింది గోవా, డయ్యూ, డామన్‌లను పోర్చుగల్‌లోని వర్తక పారిశ్రామిక కంపెనీలు దోచుకుంటున్నాయి

ఈ పరిస్థితిని భారత దేశం సహించజాలదు

నేటోచిత విముక్తి పోరాటంద్వారా భారతదేశం స్వాతంత్ర్యం సాధించుకున్నది అటువంటప్పుడు తన భూభాగములోని కొన్ని జిల్లాలింకా విదేశీ పాలనక్రింద వుండడం భారత ప్రజల జాతీయ భావాలకు పొసగని విషయం

పోర్చుగీసు వలసాధిపత్యం భారత ప్రజల గౌరవప్రత్తులకో సవాలుగా వుంది అంతేగాదు స్వాతంత్ర్య దేశమైన భారతదేశ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలకుకూడా ఈ వలసాధిపత్యం ఆటంకం.

భారతదేశ ఆర్థికాభివృద్ధి కవసరమైన గోవా, డామన్, డయ్యూలలోని సహజసంపద దానంతటినీ పోర్చుగీస్, తదితర విదేశీ సామ్రాజ్యవాదులు అపహరించుకుంటున్నారు ఇటీవలికాలంలో గోవా, భారత యూనియన్ల సరిహద్దుల్లో దొంగ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఈ వ్యాపారంవల్ల కాములాభిస్తుండడంవల్లనే పోర్చుగీస్ అధికార్లు దానిని అరికట్టడంలేదు గోవా నేడుదొంగ వ్యాపారులకు కేంద్రమైంది భారతకస్టమ్స్ అధికారుల అంచనాలను బట్టి గోవా సరిహద్దుల్లో1954లోపట్టుబడ్డ దొంగసరుకులు 24 లక్షల 52 వేల 57 రూపాయలు విలువైన కలవని తేలింది ఇది మొత్తం దొంగసరుకుల్లో పదిశాతం మాత్రమే, ఈ విధంగా రాల ప్రణాళిక మనుగు క్రింద పోర్చుగల్ ప్రభుత్వం ప్రణాళికకు కేటాయించిన డబ్బు మొత్తంలో 60 శాతానికి పైగా విమాన కేంద్రాలు, అనేక కీలకమైన రవాణా మార్గాల నిర్మాణానికి నిజర్వు చేసివుంచింది ఈ నాడు గోవాలో 15 వేల మందికి పైగా సైనికులున్నారు. అంటే గోవాలోని ప్రతి 40 మంది పౌరులకూ ఒక సైనికుడు చొప్పున ఉన్నాడన్నమాట పోర్చుగీసు యుద్ధ సైనికులు హిందూ మహాసముద్రములో గస్తీలు తిరుగుతూ వుంటారు అమెరికాతో పోర్చుగల్ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అమెరికా గోవాకు ఆయుధాలు, తదితర సైనిక సామగ్రి అందిస్తోంది ఈ ఒప్పందం 1951 జనవరి 5 న కుదిరింది 1951 లో పోర్చుగల్‌కు 80 లక్షల రూపాయలు విలువైన కల ఆయుధాలను అమెరికా సప్లయి చేసింది

అమెరికా అండతో పోర్చుగల్ ఆటలు

భారతదేశంలోని పోర్చుగీసుస్థావరాలలో పోర్చుగల్ యుద్ధ ప్రయత్నాలన్నీ అమెరికా ఒత్తిడి, సహకారం వల్లనే సాగుతున్నాయి పశ్చిమాసియాలోని ఈ అతికీలక మైన ప్రాంతంలో సైనిక స్థావరాలు నెలకొల్పాలని అమెరికా ఆలోచించడమే ఇందుకు కారణం ఈ సందర్భంలో పోర్చుగల్ ప్రభుత్వంలోని మాజీవలసలమంత్రి, నేవల్ ఓవర్‌సీస్ బ్యాంకులో వాటాదారుడూ అయిన థియోఫిలీడువార్డ్ అన్న ఈ క్రింది మాటల్ని పరిశీలించడం అవసరం

"మాకు చెందిన ఈ రాష్ట్రాల్లో (గోవా, డయ్యూ, డామన్‌లు) నిరంతరం సర్వహంగులూగల సైనిక స్థావరాలుండడం మా ప్రయోజనాల (పోర్చుగల్) దృష్ట్యా మేగాకుండా మా మిత్ర దేశాల ప్రయోజనాల దృష్ట్యా కూడా అవసరం"

పోర్చుగల్‌కు సాయంగా అమెరికా సైనికులతో దార్లనుకూడా పంపుతోంది మార్మగోవా రేవు పొంత్రి జిల్లాలో నిర్మాణంలో వున్న సైనిక విమానస్థావరాలకు, బంబోలిం స్థావరాలకు అమెరికా సాయం చేస్తోంది స్వంత యింజనీర్లను పంపింది

భారత భూభాగంపై ఈ విధంగా సైనిక స్థావరాలను నిర్మించడం భారతయూనియన్ భద్రతకే ప్రమాదం ఈ స్థావరాలను వలసవాదులు ఏ క్షణంలోనైనా భారత జాతీయ ప్రయోజనాలకు హానికలిగించే పద్ధతిలో వినియోగించవచ్చు

ఇప్పటికే పోర్చుగీస్ పాలకులు తరచు భారత యూనియన్ భూ, సముద్ర, ఆకాశ సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పూనుకుంటున్నారు

రాజకీయహక్కులు మృగ్యం

విశేష సామ్రాజ్యవాదులచే పీల్చి పిప్పిచేయబడ్డ గోవా, డయ్యూ, డామన్ ప్రజలు తరుదేశ పరిపాలనా వ్యవహారాల్లో పాల్గొనడానికి గాని, రాజకీయ హక్కులకుగాని నోచుకోలేదు వాటిన్నింటికీ వారు దూరం చేయబడ్డారు పోర్చుగీస్ స్థావరాలలోని పరిశీలనా వ్యవస్థనుగూర్చి ఎ ప్లస్ డి ఆదిశాలంనాటి వలస చరిత్ర జ్ఞాపకం వస్తుంది ఈ స్థావరాలు గవర్నర్ జనరల్ ఆధిపత్యాన వున్నాయి

ఇటీవల పోర్చుగల్ ప్రభుత్వం నియమించింది ఇతడు పోర్చుగల్ లోని వలస మంత్రికి బాధ్యుడై వుంటాడు "పోర్చుగీస్ ఇండియా ప్రభుత్వ పరిపాలనా మండలి" అన్న పేరుతో వ్యవహరిస్తున్న వ్యవస్థ నిజమైన ప్రాతినిధ్యం కలది కాదు ఆదొక కీలుబొమ్మ సంస్థ ఇందులో 12 మంది సభ్యులుంటారు వారిలో ఏడుగురు అధికారులుంటారు వారిని పోర్చుగల్ ప్రభుత్వం నియమిస్తుంది మిగతా వారిని కొద్ది సంఖ్యలోవున్న ఓటర్లతో ఎన్నికచేస్తారు 1955 లో "సంస్కరణ" అంటూ పోర్చుగీసు ప్రభుత్వం తలపెట్టింది దీనిప్రకారం పైపాలనమండలికి విశేషాధికారాలు లభించాయి అంతేగాని స్థానాల రాజకీయ జీవన పరిస్థితి మెరుగ్గాలేదు ఇంతవరకూ ఈ మండలి గవర్నర్ - జనరల్‌కు సహాయంగావుండే సలహాలోచన సమితిగానే వ్యవహరిస్తోంది ఈ మండలి నిర్వహించే అసలు పాత్ర ఏమిటి? ముసాయిదా బడ్జెట్‌ను చర్చిస్తుంది కాని గవర్నర్-జనరల్ ప్రతిపాదన్ని మార్చడానికి హక్కులేదు ఎట్టి సవరణలూ చేయకూడదు!

పరిపాలనా శాఖలన్నిటా తెల్లవాళ్ళే (యూరోపియన్లే) నియుక్తులైనారు, కాకపోతే క్రిందితరగతిశాఖల్లో ఎవరైనా భారతీయులు వుంటే వుండొచ్చు సైన్యంలో ఆఫీసర్లంతా యూరోపియన్లే

పోర్చుగల్‌లో 'భాగంగా' బుడతకీచులు ఊహించుకుంటున్న గోవా, డయ్యూ, డామన్‌లు పోర్చుగల్ పార్లమెంటుకు ఇద్దరు ప్రతినిధుల్ని ఎన్నుకుంటారు ఎన్నికల్లో పాల్గొనేహక్కు మొత్తం జనాభాలో 8 శాతానికి పరిమితం అంటే 20 వేలమందికి మాత్రమే ఓటింగ్ హక్కు వుంది

పోర్చుగీస్ స్థావరాల్లో రాజకీయ స్వాతంత్ర్యం వృగ్యం గోవాలో బ్రతికి బట్టకడుతున్న పార్టీ అల్లా ఒక్కటే, అదే నేషనల్ యూనియన్ ఇది ఫాసిస్టు అనుకూలపార్టీ ఇంతకు మించి మరో మతో ప్రతిపక్షపార్టీకి అవకాశంలేదు రాజకీయ,సాంఘికరంగాల్లో పాల్గొన్న వారికి జైలుశిక్షే గతి లేదా ప్రవాసమే శరణ్యం కథలూ, సమాచారాలూ తుపాకులతో చెల్లాచెదరవుతుంటాయి' పత్రికా స్వాతంత్ర్యం కూడా వృగ్యం విపరీతమైన సెన్సార్‌షిప్ అమలులోవుంది చివరకు ఆటల పోటీలు కూడా నిషిద్ధాలు! పోటీలు పెట్టుకోవాలనుకున్నా,సాహిత్యసభలు జరుపుకోవాలనుకున్నా అధికార్ల అనుమతికావాలి చివరకు లండన్ పత్రికైన "టైమ్స్" కూడా గోవాలోసాగుతున్న క్రూర పోలీసు పరిపాలనను గూర్చి ప్రస్తావించక తప్పలేదు

ఆ పత్రిక ఇలావ్రాసింది "అక్కడ ఎన్నికైన శాసనసభ లేదు గోవన్లను కొద్దిగుండి యూరోపియన్లు పాలిస్తున్నారు రాజకీయ స్వాతంత్ర్యం ఎంత పరిమితంగా వుండాలో అంత పరిమితంగా వుంది"

నిర్బంధ చట్టాలు

1955లో ఒకచట్టం వచ్చింది దాని ప్రకారం గోవా, డయ్యూ, డామన్‌లను భారతదేశంలో విలీనం చేయాలని కోరేవారందరికి 8 నుండి 24 సంవత్సరాల జైలుశిక్ష విధిస్తున్నారు

అయితే పోర్చుగీస్ అధికారులు ఎన్ని క్రూర నిర్బంధాలు పెట్టినా విముక్తి పోరాటం సడుపుతున్న పోర్చుగీసు స్థావరాల్లోని ప్రజల దృఢతరదీక్షను అడ్డుకోవలే పోతోంది

గోవా, డయ్యూ, డామన్‌ల పోరాటం, భారత ప్రజాజాతీయ విమోచనోద్యమంతో సన్నిహితసంబంధంకలిగివుంటూ వచ్చింది ఆ బరబడిసే నేడు గోవా ప్రజలంతా నిరంతరం పోర్చుగీసు వలస దార్లకు వ్యతిరేకంగా విముక్తిపోరాటం సడుపుతున్నారు గోవా ప్రజల పోరాటాన్ని సోవియటు ప్రజలు బలపరుస్తున్నారు భారత యూనియనులో విలీనమవాలన్న తమ న్యాయమైనకోర్కెను బలపరుస్తున్నారు గోవా ప్రజలకు విజయం త్వరలో సిద్ధించుగాక!

(సమాప్తి)

అంతరిక్షానికి బాట

సోవియట్ దేశ వీరుడు యూరీ గగారిన్ సీరియల్ స్వీయ యాత్రా కథనం



[ప్రప్రథమ అంతరిక్ష యాత్రికుడు యూరీ గగారిన్ "అంతరిక్షానికి బాట" అన్న పేరుతో రాసిన స్వీయయాత్రా కథనాన్ని ఈ సంచికనుండి ప్రతి ఆదివారం సీరియల్‌గా ప్రచురిస్తున్నాం ఈ గ్రంథంలో ఆసక్తిదాయకమైన ఆయన అంతరిక్ష యాత్రానుభవాలు వివరంగా చిత్రించబడ్డాయి

అంతరిక్ష యాత్రకు ముందు "గగారిన్ పొందిన శిక్షణానుభవాలను చిత్రించే ఈ భాగంతో ఈ కథనాన్ని ప్రారంభం చేస్తున్నాము — సం]

బ్రొంకరం హెచ్చుగా అతికేకంగా గిరగిర తిప్పే సెంట్రిఫ్యూజ్ సాధనం మీద పొందిన శిక్షణవల్ల, సహజత్వరగా కేకం పెరిగిపోయే పరిస్థితులకీ, దీర్ఘకాలంపాటు ఎన్నో రెట్లుగా వున్న అధిభారాన్ని భరించటానికీ మేము అలవాటుపడ్డాం అప్పటి శరీర పరిస్థితి, శరీరంలో వివిధావయవాలూ ఎలాచేయటాన్ని అతినిక్కచ్చిగా కొలవగల విద్యుత్ శారీరక యంత్రం ఒక దాన్ని ఆసెంట్రిఫ్యూజ్ సాధనానికి అమర్చారు మా మానసిక దక్షతా, బుద్ధికుశలతా పరీక్షించటం జరిగింది ప్రత్యేకంగా నిర్దేశించిన కొన్ని కొన్ని పనులు చేతులతో చేయించారు వెర్రెత్తినట్లు గిర్రున తిరిగిపోతుండే ఆ సాధనంమీద కూర్చుని మేము, ఎదురుగా తెరమీద కనిపించే అంకె లేమిటో బిగ్గరగా చెపుతూ జ్ఞాపకం పెట్టుకోవలసి వుండేది ఒకటి నుంచి పదివరకూ యీ అంకెలు అస్పష్టంగా తెరమీద ప్రత్యక్షమయేవి ఒక్కొక్క అంకే, పెరుగుతున్న కొద్దీ వాటి సైజు తగ్గిపోయేది అత్యధిక వేగంతో తిరుగుతూ, నేను 4 అంకెనూ, 8 అంకెనూ తేడా గుర్తించగలిగాను

విజ్ఞానశాస్త్రంఅన్నా, ఇంజనీరింగ్ అన్నా మా బృందమంత ఆసక్తికల బృందం మరొకటి మీకు కనపించదనుకుంటాను సహచరులు పరస్పరం తోడ్పడుకుంటూవుండే నిజమైన కలిసికట్టుతనం మాలో వుంది సహచరుల తెలరయినా చిక్కుల్లోవుంటే, తోడ్పడేందుకు అంతా పరుగెత్తేవాళ్ళం ఒకరిని మించాలని ఒకరం ప్రయత్నించినప్పటికీ, ప్రత్యర్థులకుని అనుకునేవాళ్ళం కాదు అందరూ మాదా, ఏకైక సామాన్య ఆశయాన్ని సాధించేందుకు మా శక్తి సామర్థ్యాలని పోగుపెట్టే వాళ్ళం మాలో ఒకరిని అంతరిక్ష యాత్ర జరిపేందుకు ఎన్నుకుంటారని మాకు తెలుసు మిగతావాళ్ళు కూడా చేసేది వుందనీ, మొదటి వ్యక్తి ప్రారంభించినదాన్ని కొనసాగించి పెంపొందించవలసి వుంటుందనీ కూడా మాకు తెలుసు

పార్టీ సభ్యుడిగానే నేను అంతరిక్ష యాత్ర జరపదలచుకున్నాను సోవియట్ ప్రజల తమ జీవితంలో నిర్ణయాత్మక సంఘటనలకు ముందు, లెనిన్‌కి సంబంధించిన పార్టీలో చేరటమన్నది ఒక సంప్రదాయం అయింది మొదటి పంచవర్ష ప్రణాళికల్ని సాధించినవారూ ఆ పని చేశారు శక్తి ప్రపూరిత మహాయుద్ధంలో వీరులూ అదే పని చేశారు. ఇప్పుడు ప్రజలు చేసేదీ అదే

మా కుటుంబం నన్ను అభినందించింది తర్వాతా సెప్యోనోవ్ నా పూర్తిపేరును తండ్రి పేరుతో కలిపి పిలుస్తూ ఈ విధంగా అన్నాడు "యూరీ అలెక్సేయేవిచ్! మీరు ఒక గొప్ప బాధ్యత తీసుకున్నారు కమ్యూనిస్టు అంటే ఏ పాటి కళంకం వున్నా పైకి కనిపించేవ్యక్తి"

పార్టీసభ్యుడుగా నన్ను చేర్చుకున్న రోజు, నా జీవితంలోకెల్లా గమనించతగ్గరోజు ఆ రోజున నేను, స్టార్ స్కూల్‌లోవున్న మా నాన్నకి ఉత్తరం రాశాను నేను కమ్యూనిస్టు కావాలని ఆయన చాలా కాలంనుంచీ అనుకున్నాడు చివరికి ఆయన ఆశ ఫలించింది

ఆనందపూర్వకమయిన ఆ రోజుల్లోనే అంతరిక్షనౌకకి రూపురేఖలు దిద్దిన ప్రధాన డిజైనర్‌ని మాకు పరిచయం చేశారు దీనిలోపం మేము చాలాకాలంనుంచీ ఎదురు చూస్తున్నాము ఆయన చాలా సరదాగా, నవ్విస్తూవుండే మనిషి నిజాయితీ ఉట్టిపడే నిజమైన రష్యన్ ఆయన ఆయన ఇంటిపేరూ, తండ్రిపేరూ, ఆయన పేరూకూడా సిసలైన చక్కటి రష్యన్ పేర్లే తనని కలుసుకుని కలుసుకోటంతోనే, మాకు తానంటే ఎంతో అభిమానం కలిగేటట్లు చేశారు మమ్మల్ని తనతో సమానులుగా, అత్యంత సన్నిహితులైన సహోద్యోగులుగా ఆయన మాశారు ముందు మమ్మల్ని ఆయన అనేక ప్రశ్నలు వేశారు శిక్షణలో ప్రతి ఘట్టంలోనూ మేము ఎట్లావుండీ ఆయన తెలుసుకోదలిచారు

"ఇది చాలా కష్టం నాకు తెలుసు విసా మీరది పూర్తిచెయ్యక తప్పదు లేకపోతే అక్కడ పట్టీకొట్టాల్సి వస్తుంది" అంటూ ఆకాశం చూపించారాయన

తేడి అలవాటయ్యేందుకు ఏర్పాటు చేసిన గది చిరాకు పుట్టేదిగా వుందని మాలో ఒకరు ఫిర్యాదు చేశారు అంతరిక్ష నౌక కోశంలో వేడి 15 మొదలు 22 డిగ్రీలు సెంటిగ్రేడ్‌వరకూ మారుతూ వుంటుందని ఆయన చెప్పారు అయితే, అంతరిక్ష యాత్రికుడు ఏ అవాంతరానికయినా సిద్ధపడాలి ఎందుకంటే అంతరిక్ష నౌక భూమిమీదికి దిగుతున్నప్పుడు, వాతావరణంలో గాలి దట్టంగావు దేవోట్లు, అంతరిక్షనౌక బయటి కవచం కొన్ని వేల డిగ్రీల వరకూ వేడెక్కుతుంది

మాకు దిగ్భ్రాంతి కలిగింది అంత వేడెక్కిన కవచంలో పల మనిషి ఉండటమంటే ఊహించుకోండి అది సమస్యటానికి వీల్లేదనిపించింది దాంతో మాకు కొంత ఆదుర్దా, కొంత ఉత్సాహం -రెండూ కలిగాయి

ప్రధాన డిజైనర్ మమ్మల్ని తన బిడ్డ దగ్గరికి —అంటే అంతరిక్ష నౌక దగ్గరికి —తీసుకు వెళ్లాడు ఆధునిక ఇంజనీరింగు సాధించిన మహత్తర విషయం అది ఎన్నో వైజ్ఞానిక విజయాలు ఇమిడ్చిన రూపే సృష్టి అది

"ఇటు చూడండి' అంతరిక్ష నౌక బయటికవచం, చోదకుడు కూర్చునే పెట్టె ఈ రెండూ భూమిమీదికి దిగే టప్పుడు మూడి, బూడిదగా కాకుండా రక్షించేందుకు మంచి సమర్థవయిన కొడుగు అమర్చాము అన్నారాయన

నిర్మించినవారు తప్పితే, మరొక్క నరమానవుడి కళ్ళ పడని ఆ ఎగిరే యంత్రాన్ని మేము ముగ్ధులయిపోయి చూశాము మహా శక్తికల అంచెల రాకెట్ ఒకదాని ముక్కుకి ఈ అంతరిక్ష నౌకను అమర్చి, ఆకాశంలోకి పంపుతారనీ, భూమిచుట్టూ ఒక కక్ష్యలో ప్రవేశించి, రాకెట్‌నుండి విడిపోతుందనీ ప్రధాన డిజైనర్ చెప్పారు ఆ తరవాత ఆయన, ఇంతకుముందు మేము వినని సంగతి ఒకటి చెప్పారు మొదటి అంతరిక్ష యాత్ర కార్యక్రమాన్ని పట్టి, ఈ నౌక భూమిచుట్టూ ఒకేసారి మాత్రమే తిరుగుతుందని ఆయన చెప్పారు

"అయితే, అది ఇంకా ఎక్కువ కూడా వెళ్ళగలదు" అన్నారాయన బయటనుంచి అంతరిక్షనౌకని జాగ్రత్తగా మమ్మల్ని చూడనిచ్చారు మేము అనుకున్నట్లుగా చోదకుని పెట్టెకు అన్నివైపులా మూసివేయటం జరగలేదనీ, దానికి కిటికీకంతలు చాలా వున్నాయనీ ప్రతి ఒక్కరమూ గమనించాం

"కిటికీ కంతలకు అమర్చిన గాజు పలకలు కూడా వేడికి తట్టుకోగలిగినటు వంటివి అంతరిక్ష నౌక ఎగురుతూ వున్నప్పుడు అన్నీ గమనించడానికి ఈ కిటికీ కంతలు ఉపయోగిస్తాయి" అని చెప్పారాయన

ఒకరి తరువాత ఒకళ్ళంగా, మేము చోదకుని కోశంలోకి ప్రవేశించాము విమానంలో చోదకుడు కూర్చునే కాక్‌పిట్‌కన్నా అది విశాలంగా వుంది ఈ కోశంలో తన కుర్చీలో కూర్చుని, అంతరిక్ష యాత్రికుడు వివిధ విషయాలూ పరిశీలిస్తూ వుండగలడు భూమికి సంకేతాలు పంపుతూ వుండగలడు అంతరిక్ష నౌకని అదుపులో వుంచి, అవసరమయితే కాలుసీసదారంలో దాన్ని నడిపించగలడు అబ్బ! తమాషాగా కోశంలో ఏమేమి వస్తువులు వున్నాయని! అది విమానంలో చోదకుని గది మోస్తరుగా లేకలేదు

ఎడం పక్కన మీటల బల్లవుంది ఆ మీటలతో రేడియో టెలిఫోను నడిపించవచ్చు, కోశంలో వేడినిమార్చవచ్చు చోదకుడు స్వయంగా నౌకని నడిపించటానికి కాలుసీసిన మరలు నడిచేటట్లు చేయవచ్చు నౌక కేంద్రీకరించటానికి ఉపయోగించే రెట్రోఇంజన్‌ను నడిపించవచ్చు

కుడివైపున ఒక రేడియోపెట్టు, అతి రహస్యమైన నౌకని కాలుసీసినదారిలో నడిపించే యంత్రాలూ వున్నాయి సరిగ్గా ఎదురుగా ఇంకొక బల్లమీద అనేక విషయాలు తెలిపే ముళ్లు గడియారాల సొస్తరు - వున్నాయి సంకేతాలు తెలుసుకునే తెర ఒకటీ, విద్యుచ్ఛక్తితో పనిచేసే ఈ గడియారం ఒకటీ, అంతరిక్ష నౌక కక్ష్యలో వెడుతున్న ప్రకారం కింద భూమిమీద ఏయే ప్రాంతాలు కనిపిస్తాయో చూపించే పద్ధతిలో తిరుగుతూ వుండే భూగోళపు నమూనాకూడా వుంది ఆ గోళానికి దిగువన టెలివిజన్ కెమేరా ఒకటి వుంది భూమిమీద వాళ్ళు అంతరిక్ష యాత్రికుణ్ణి చూస్తూ వుండేందుకు ఈ టెలివిజన్ కెమేరా ఉపయోగిస్తుంది దానికి దిగువన కిటికీ కంత ఒకటి వుంది దిక్కులు తెలుసుకునేందుకు దృశ్యాంత్రం ఒకటి దానికి అమర్చారు

(సశేషం)

అడ్వాన్సు పొందండి
రు 300/- 600/- లేక 1200/-
రెండు సంవత్సరాలవరకు రోజు 18 50 నపై ఒక రూపాయి
రెండు రూపాయలు చెల్లించాలి
SUJATA (P) LTD
Qutab Road, DELHI

ఏజెంట్లు కావలయును

గ్రాంతరకపు కాలెండర్లకు మరియు అద్భుతమైన డిజైనులకు, ఇండియా అంతటా ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలయును పుబలైన మరతులు ఉచిత ఏజెన్సీ సాహిత్యం కొరకు వెంటనే వ్రాయండి

Empire Calendar Mfg Co,
P B 6734 (v) Calcutta-7

మెండరు నోటీసు

కృష్ణా డిస్ట్రిక్టు కో-ఆపరేటివు మార్కెటింగుసొసైటి లిమిటెడ్, విజయవాడ వారి రసాయనపు ఎరువులు, విత్తనము, ఇనుము మొదలైనవి రకరకాలు ఎగుమతి, దిగుమతి చేయుటకున్నూ, లారీ ట్రాన్సపోర్టు కనీసము 6 మైళ్లు నుండి 50 మైళ్ల వరకు రైల్వే గూడ్సు షెడ్డు కంటే విజయవాడ మునిసిపల్ ఏరియాలోనున్న గోడౌన్లకు సరుకు చేర్చుటకు మైలు రేటునూ, లారీల ఎగుమతి, దిగుమతులు రేటునూ నీల్లు టెండరుద్వారా మాకు 12-8-61 తేదీలోగా పంపవలెను నీల్లు టెండరుతో ఎర్నెస్టు డిపాజిట్టు క్రింద రు 500 లు కొత్కము ఆఫీసులో చెల్లించి చలానాగాని, బ్యాంకు డ్రాఫ్టుగాని పంపవలెను టెండరు ఖాయపర్చిన వెంటనే సెక్యూరిటీ డిపాజిట్టు క్రింద రు 4,500 లు చెల్లించ వలెను తదితర మరతులు యీ సంఘఆఫీసులో తెలుసు కొనవచ్చును

(సం) వి కేశవరావు
ప్రెసిడెంటు

ఎన్ సి సి ఉద్యోగులకొరకు

యూనిఫారములు, బూట్లు, కుట్టుట మరియు మరమ్మతులు చేయుట

దిగువ పేర్కొనబడినవాటికి ప్రత్యేకమైన సీల్డు టెండరులు 28-8-61 వ తేదీ మ॥ 12 గం॥వరకు స్వీకరించబడును

1 12 ఆంధ్ర ఇంజనీర్ పి యల్ ఎన్ సి సి మరియు 8 ఆంధ్ర ఇ ఎమ్ ఇ సెక్షన్ ఎన్ సి సి యొక్క సీనియర్, జూనియర్ మరియు బాలికల శాఖల ఎన్ సి సి ఉద్యోగస్తుల కొరకు యూనిఫారములు కుట్టుట మరియు మరమ్మతులు చేయుట

2 12 ఆంధ్ర ఇంజనీర్ ఎ యల్ ఎన్ సి సి మరియు ఆంధ్ర ఇ ఎమ్ ఇ సెక్షను ఎన్ సి సి రెంటికి ఎన్ సి సి ఉద్యోగస్తుల బూట్లు మరమ్మతు చేయుట

టెండరు మరతులు మరియు టెండర్లకు ప్రత్యేకమైన ఫారములకొరకు ఆఫీసరు కమాండింగ్, 12, ఆంధ్ర ఇంజనీర్ పి యల్ ఎన్ సి సి, ఇంజనీరింగ్ కాలేజీ, అనంతపూర్ వారికి రు 1/- తో పాటుగా దరఖాస్తు పంపి

ది 21-8 61 సాయంత్రం 2 గంటల వరకు టెండరు మరతులు మరియు ప్రత్యేకమైన టెండరు ఫారములు "కమాండింగ్ ఆఫీసరు, 12 ఆంధ్ర ఇంజనీర్ ఎ యల్ ఎన్ సి సి ఇంజనీరింగ్ కాలేజీ, అనంతపూర్" వారికి ఒక రూపాయి చెల్లించుతూ, దరఖాస్తు చేసి పొందవచ్చును

DA-1513(1)/61

చిత్రజ్యోతి

కొరతకు కొరతలేని భారత దేశం!

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

1980 నాటికి అందరికీ తిండి ఉచితంగా అందేటట్లు చెయ్యటానికి రష్యా వాళ్లు పథకం వేస్తున్నారు అందరికీ అంటే సోవియట్ రష్యాలో అందరికీనీ - ఇతరదేశాల్లో కాదు మిగిలిన దేశాల్లో యుద్ధప్రకారం ధర్మం నాల్గు పాదాలమీద నడుస్తూ ఉంటుంది ఈ నాలుగు పాదాలూ ఏవీ అంటే (1) నూటికి 80 లాగాయతు 80 మంది పరూ పరిఅయిన తిండిలేక, అసలే తిండిలేక ఉండటం, (2) కొందరికి తిండి జాస్తిఅయిపోయి అజీర్ణవ్యాధులు నివారణచేసే, ఆకలి కలిగిచేయడంలేదు (3) ఆహారధాన్యాలు గోదాముల్లో మురిగిపోయి, బడుగుజీవాలు జీవిం అనవస్సడు మంచి ధాన్యం ఖరీదుకు అమ్ముతుండటం, (4) ఏకంగా ధాన్యం తీసుకపోయి సముద్రంలోపొయ్యటం, పందులకు పెయ్యటం, బాయిలర్లలో తగలెయ్యటం వగైరా, వగైరా ఇవన్నీ స్టిక్టుగా ఆర్థికసూత్రాలనుబట్టే జరుగుతున్నాయి

రష్యాలో ధర్మానికి ఒక్కపాదమూ ఉన్నట్టు కనబడదు అక్కడ కళ్ళలో ఆకలి పెట్టుకున్న వాళ్లు లేరట - వెళ్లొచ్చినవాళ్ళు చెప్పారు పైపెచ్చు రష్యనులు తిండి సహాతింటారుట మనసీనీటుడు ఆశోక్‌కుమార్ వాళ్ళతిండి చూసి హడలిపోయాడు అయితే క్రమించేవాడు ఎక్కువ తిండి హరించుకోగలడు నడిచే వ్యాయామంకూడా జేనివాడికే "అజీర్ణమాత్రలు" కావాలి రష్యానుంచి మనకు వచ్చిన గోధుమలు పుచ్చిపోయినవి కావుట అక్కడ వాళ్ళు ఆహారపదార్థాలను సముద్రంలోనూ, బాయిలర్లలోనూ పోస్తున్నట్టు పాశ్చాత్య అభిజ్ఞులు చెప్పలేదు

బహుశా రష్యావాళ్లు తిండిగింజలు సముద్రంలో పొయ్యకపోవడానికి ఒక కారణం ఉంటుంది సోవియట్ వ్యవసాయం చాలా హీన స్థితిలో ఉన్నట్టు పాశ్చాత్య నిపుణులు చెబుతున్నారు అటువంటి పరిస్థితిలో 1980 కల్లా అందరికీ ఉచిత భోజనం ఎట్లా పెడతారూ?

ఇది మనవంటిపామరులు సమాధానం చెప్పే ప్రశ్న కాదు పాశ్చాత్యవిజ్ఞులు చెప్పాలి వారు చెబుతున్న డేమిటంటే, అందరికీ తిండిగింజలు ఊరికే పంచాలంటే రవ్వయను ఆర్థిక వ్యవస్థను ఇంకెక్కడో తోక తెగ్గోస్తారట ఎలా తోక తెగ్గోస్తారు? దానికి చాలా మార్గాలున్నాయి-మధ్యే ఆర్థిక రంగంలో ఆర్థిక నిర్బంధాలు పెట్టవచ్చుట, లేదా మరొక ఆర్థికరంగంలో కొనగోలు పరిమితం చెయ్యవచ్చుట

ఈ సంగతి తెలియగానే నాకు పరమానందమయింది జనానికి తిండి అన్నిటికన్నా ముఖ్యం మనదేశంలో అందరూ తిండితినాలని నాగాఢవాంఛ నా దేశాభిమానం తరుచు